# క్యాన్సర్ కాని ఫైల్లిడస్ ట్రూమర్

## ఫైల్లిడస్ ట్రూమర్ అంటే ఏమిటి?

ఫైల్లిడస్ ట్రూమర్ అనేది కణజాలం యొక్క గట్టి ముందు, ఇది రొమ్ము యొక్క సపోర్టివ్ కణజాలం( స్ట్రోమా)లో కనిపిస్తుంది. రొమ్ము వయస్సు మరియు మార్పుల కారణంగా ఇది సహజంగానే అభివృద్ధి చెందుతుందని భావించబడుతోంది.

ఫైల్లిడస్ ట్రూమర్ వచ్చిన తరువాత వేగంగా పెరుగుతుంది మరియు చాలా పెద్దది అవుతుంది. కొన్నిసార్లు ఆ ప్రాంతం యొక్క ఉండే చర్మం ఎర్రబారినట్లుగా కనిపిస్తుంది(వాపు)

ఒక మహిళ యొక్క జీవితకాలంలో ఇవి ఎప్పుడైనా ప్రభావం చూపించినప్పటికీ, ఫైల్లిడస్ ట్రూమర్‌లు 40 మరియు 50 సంవత్సరాల మధ్య ఉండి ఇంకా మెనోపాజ్ దశను దాటనివారికి అత్యంత సాధారణంగా వస్తుంది. ఒక్కసారి కంటే ఎక్కువసార్లు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ, వచ్చే సంభావ్యత తక్కువగా టుంది.

ఫైల్లిడస్ ట్రూమర్‌లు సాధారణం కావు మరియు ఇది సాధారణంగా ప్రాణాంతక కణితలు కావు. అయితే, కొన్నిసార్లు ఇవి ప్రాణాంతకంగా ఉండవచ్చు. వీటిని మూడురకాలుగా వర్గీకరించవచ్చు.


- ప్రాణాంతకం కాని
- బోర్డర్‌లైన్‌లో ప్రాణాంతకం
- ప్రాణాంతకమైన

ప్రాణాంతక ఫైల్లిడస్ ట్రూమర్‌లు తొలగించిన తరువాత తిరిగి రావడం అసాధారణమైనప్పటికీ, తిరిగి రావొచ్చు. చాలా అరుదైన సందర్భాల్లో ఇది బోర్డర్‌లైన్ ప్రాణాంతకం మరియు ప్రాణాంతకం కావొచ్చు..

## ఫైల్లిడస్ ట్రూమర్‌లు ఏవిధంగా నిర్ధారిస్తరు?

ఇది వేగంగా అభివృద్ధి చెందుతుంది కనుక రొమ్ములో కణిత ఉన్నప్పుడు సాధారణంగా ఫైల్లిడస్ ట్రూమర్ గమనించబడుతుంది. ట్రిపుల్ అసెస్‌మెంట్ అవసరం అవతుంది- క్లినికల్ రొమ్ము పరీక్ష, బైలాటరల్ మామ్మోగ్రామ్, అల్ట్రాసౌండ్ గైడెడ్ కోర్ నీడిల్ బయాప్సీ.

ప్రాణాంతకం కాని ఫైల్లిడస్ ట్రూమర్‌లను నిర్ధారించడం చాలా కష్టం ఎందుకంటే, అవి ఫైబరోడెనోమా వంటి ఇతర రొమ్ము సమస్యలతో పాటు కలిసి ఉండవచ్చు. కొన్నిసార్లు, రోగనిర్ధారణ నిర్వచించడం కొరకు కణిత తొలగించడం కొరకు శస్త్రచికిత్స చేయాల్సి రావొచ్చు.





ఫైల్లిడస్ ట్రూమర్ (ఎడమ రొమ్ము) - మామ్మోగ్రామ్ (సిసి & ఎమ్ఎల్‌వో వ్యూలు)

## చికిత్స

ఫైల్లిడస్ ట్రూమర్‌లకు ఎప్పుడూ శస్త్రచికిత్స ద్వారా చికిత్స చేస్తారు. ఎలాంటి శస్త్రచికిత్స అవసరం అవుతుందని స్పెషలిస్టు చర్చిస్తాడు

---

## రొమ్ము సంరక్షణ శస్త్రచికిత్స -
## **విస్తృతంగా స్థానిక ప్రాంతం తొలగింపు**

పటం 1 పటం 2

సౌజన్యం: బ్రెస్ట్ క్యాన్సర్ కేర్, యుకె

పటం 1: రొమ్ములో కణిత యొక్క స్థానం



పటం 2: స్థానికంగా గాటు పెట్టిన తరువాత మచ్చ ఉండే స్థానానికి ఉదామరణ

---

సాధారణ రొమ్ము కణజాలం చుట్టూ ఉండే మొత్తం కణితిని తొలగించడమే శస్త్రచికిత్స యొక్క లక్ష్యం. కణితిని తొలగించేటప్పుడు ఆరోగ్యవంతమైన కణజాలానికి తొలగించిన కణితికి మధ్య స్పష్టమైన అంతరం ఉండాలి, ఎందుకంటే ఇది వ్రణం తిరిగి వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ప్రాథమిక శస్త్రచికిత్స తరువాత స్పష్టమైన అంతరం సాధించనట్లయితే, తదుపరి శస్త్రచికిత్స సిఫారసు చేయబడుతుంది.

---

రొమ్ము తొలగింపు -
**మాస్టెక్టోమి**

పటం 3 పటం 4

సౌజన్యం: బ్రెస్ట్ క్యాన్సర్ కేర్, యుకె

పటం 3: రొమ్ములో కణిత యొక్క స్థానం

పటం 4: స్థానికంగా గాటు పెట్టిన తరువాత మచ్చ ఉండే స్థానానికి ఉదామరణ

---

ఒకవేళ కణితి రొమ్ములో గణనీయమైన స్థానాన్ని ఆక్రమించినట్లయితే, అప్పుడు మాస్టెక్టోమి సిఫారసు చేయబడుతుంది.

ఈ కణితులు తిరిగి వచ్చే సంభావ్యత ఉన్నదా?

చాలా సందర్భాల్లో, ప్రాణాంతకం కాని ఫైల్లొడస్ ట్యూమర్‌లకు శస్త్రచికిత్స ద్వారా విజయవంతంగా చికిత్స చేయబడుతుంది. కాన్ని కొన్నిసార్లు రొమ్ములో కణితి తిరిగి రావొచ్చు( స్థానికంగా తిరిగి రావడం అని అంటారు) ఒకవేళ ఇది జరిగినట్లయితే, మరిన్ని శస్త్రచికిత్సలు చేయాల్సి వస్తుంది.